



దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 55 | ఆదివారం 23-02-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..


## నూటికినూరు శాతం
# ఖచ్చితమైన సర్వే ఇది

- కాంగ్రెస్ శ్రేణులు దీనిని అవకాశంగా తసుకోవాలి - విపక్షాల విమర్శలను ధీటుగా తిప్పికొట్టాలి

- కాంగ్రెస్ బిసి నేతల సమావేశంలో సిఎం రేవంత్ స్పష్టీకరణ

**హైదరాబాద్,ఫిబ్రవరి22 :** బీసీ కులగణన సర్వే చేపట్టడం ద్వారా చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కులగణన విషయంలో భవిష్యత్‌లో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. రాహుల్ గాంధీ మనకు ఇచ్చిన అవకాశం ఇదని, దీనిని ప్రజల్లోకి తీసుకుని వెళ్లి విపక్షాల విమర్శలను ధీటుగా తిప్పికొట్టాలన్నారు. కేవలం అంతా సిఎం రేవంత్ చూసుకుంటారని అనుకుంటే కుదరదని అన్నారు. ప్రతి ఒక్కరూ కులాల వారీగా మీటింగ్‌లు పెట్టి ప్రజలకు వివరించాలన్నారు. దాదాపు 25 రోజుల పాటు తెలంగాణలో పాదయాత్ర చేశారని.. ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొని సోనియాగాంధీ తెలంగాణను ఇచ్చారన్నారు. రాహుల్ గాంధీ మాట ఇచ్చిన తర్వాతే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చారని సీఎం అన్నారు. రాహుల్ గాంధీ ఆశయం మేరకే సమగ్రమైన కులగణన చేపట్టామన్నారు. ఈ మేరకు బీసీ కులగణన సర్వేపై అనుమానాల నివృత్తిపై ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు.బిసి సంగాల నేతలతో ఆయన మాట్లాడారు. విపక్షాల తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని అన్నారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని భాగస్వామ్యం చేస్తూ పూర్తి పారదర్శకంగా సర్వే చేపట్టాం. అధికారిక కార్యచరణకు అధికార బృందాన్ని వేశాం. బిహార్, కర్ణాటక సహా వివిధ రాష్ట్రాల్లోఅధ్యయనం చేశాం. కులగణనలో మూడు రోజుల పాటు ఇళ్ల వివరాలు సేకరించాం. ఇందుకోసం ప్రభుత్వంలోని 15 శాఖలకు చెందిన అధికారులను నియమించాం. మొత్తం 8 పేజీలతో ఇంటి యజమాని ఇచ్చిన సమాచారాన్ని సేకరించాం. 36 వేల మంది డేటా ఆపరేటర్లను అదనంగా నియమించాం. ఎన్‌రోలర్‌గా సమాచారం సేకరించిన వారే డేటా ఎంట్రీ చేశారు. దాదాపు కోటి 12 లక్షలకుపైగా కుటుంబాలు కులగణన సర్వేలో పాల్గొన్నాయని వివరించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కులగణన ప్రయత్నమే చేయలేదు. న్యాయపరంగా, చట్టపరంగా నిబంధనలకు లోబడి చేశాం. 96.9 శాతం జరిగింది... 3.1 శాతం సర్వే రాలేదు. ఇంత పారదర్శకంగా కులగణన చేపడుతున్నా కొంత మంది నాయకులు ఇంకా చేయించుకోలేదు. మాజీ సీఎం కేసీఆర్ చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో 4 విభాగాలుగా జనాభా శాతాన్ని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సర్వేలో 5 కేటగిరీలున్నాయి. ముస్లింలలో ఓబీసీలను నాడు కేసీఆర్ ప్రభుత్వం విడిగా చెప్పలేదన్నారు. గుజరాత్‌లో కూడా ఓబీసీ ముస్లింలు ఉన్నారని ప్రధాని చెప్పారు. బీసీల లెక్క తేలితే మాకేంటి.. అని ఆ వర్గం అడుగుతారని భాజపా, భారాస భయపడుతోంది. దేశవ్యాప్తంగా కులగణన చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడుతుంది. రాహుల్ గాంధీ ప్రధాని అయితే.. అన్ని రాష్ట్రాల్లో కులగణన జరిగితీరుతుంది. కులగణనను కాపాడుకోకపోతే.. బీసీలే నష్టపోతారు. ఇంత పకడ్బందీగా సర్వే చేసిన రాష్ట్రం ఇకపై కూడా మరొకటి ఉండదని సీఎం అన్నారు. నివేదిక ఆధారంగా ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలో సూచనలు ఇవ్వాలని బీసీ సంఘాల నేతలను కోరారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ కార్యాచరణపై సూచనలివ్వాలని కోరారు. బీసీ జనాభా ప్రకారం వారికి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం చేశారు. కేసీఆర్ ,కేటీఆర్, హరీశ్ రావు జనాభా లెక్కల్లోనే లేరన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఇన్ని అవకాశాలు ఇచ్చిన.. వాళ్లు కులగణన సర్వేలో పాల్గొనలేదన్నారు. కులగణన సర్వే లెక్క తప్పైతే ఎట్ల తప్పో వచ్చి చూపించాలన్నారు. ప్రతిపక్షాలు మొండిగా..తొండిగా వాదిస్తున్నారని సిఎం రేవంత్ విమర్శించారు. కేసీఆర్ సమగ్ర కుటుంబ సర్వే తప్పుల తడక అని అందుకు సర్వే వివరాలు బయటపెట్టలేదన్నారు. కేసీఆర్ చెప్పిన లెక్కల ప్రకారం బీసీలు తగ్గారు..ఓసీలు పెరిగారని చెప్పారు. కాకి లెక్కలు చెప్పి జనాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు రేవంత్. కులగణన సర్వే తెలంగాణ దేశంలోనే తెలంగాణ రోల్ మోడల్ నిలుస్తోందన్నారు . దేశమంతా కులగణన చేయాల్సి వస్తుందని బీజేపీ భయపడుతోందన్నారు. కులగణన నూటికి నూరు శాతం పక్కా అని సీఎం రేవంత్ అన్నారు.కులగణన చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. బీసీ సంఘాలతో భేటీ అయిన రేవంత్ రెడ్డి.. కులగణనలో తెలంగాణ దేశంలోనే రోల్ మోడల్ గా నిలువబోతుందన్నారు. ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దన్నారు. సర్వే తప్పు అయితే..ఎట్ల తప్పో చూపించాలని బీజేపీ,బీఆర్ఎస్‌కు సవాల్ విసిరారు. కుట్రలో భాగంగానే బీజేపీ,బీఆర్ఎస్ కులగణన సర్వేపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. కులగణన లెక్కలు తప్పు కాదని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కులాల వారీగా సమావేశాలు నిర్వహించి కులగణన లెక్క పక్కా అని మార్చి 10 లోగా తీర్మానం చేయాలని సూచించారు. ఇకపోతే బీసీ నేతల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ఫైరయ్యారు. పార్టీ నేతలకు ముఖ్యమంత్రి క్లాస్ పీకారు. నేను చేసేది చేసినా.. ఇక మీ ఇష్టం అని నేతలకు సూచించారు.



## శక్తికాంత దాస్‌కు ప్రమోషన్

ప్రధాని ప్రిన్సిపల్ సెక్రటరీ-2 గా నియామకం



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి22:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రిన్సిపల్ సెక్రటరీ-2గా నియమితులయ్యారు. ఆయన నియామకాన్ని అపాయింట్‌మెంట్స్ కమిటీ ఆఫ్ క్యాబినెట్ ఆమోదించింది. శక్తికాంత దాస్ భాద్యతలు చేపట్టినప్పటి నుంచి ఆయన నియమాకం అమల్లోకి వస్తుంది. ప్రధానమంత్రి టర్మ్ వరకు కానీ తదుపరి ఉత్తర్వులు వెలువడేంత వరకూ ఆయన ఈ పదవిలో కొనసాగుతారని ప్రభుత్వ ప్రకటన పేర్కొంది. పీకే మిశ్రా 2019 సెప్టెంబర్ 11 నుంచి ప్రధానమంత్రికి పర్సనల్ సెక్రటరీగా ఉన్నారు. ఆరేళ్ల పాటు ఆర్బీఐ గవర్నర్‌గా పనిచేసిన శక్తికాంత దాస్ గత ఏడాది డిసెంబర్‌లో పదవీ విరమణ చేశారు. దీంతో ఆర్బీఐ 26వ గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా బాధ్యతలు స్వీకరించారు. 67 ఏళ్ల శక్తికాంత దాస్ 2018లో ఊర్జిత్ పటేల్ అకస్మాత్తుగా రాజీనామా చేయడంలో ఆర్బీఐ గవర్నర్ గవర్నర్ బాధ్యతలు చేపట్టారు. 1980 తమిళనాడు ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన దాస్ ఢిల్లీలోని సెయిట్ స్టీఫెన్ కాలేజీలో మాస్టర్ డిగ్రీ చేశారు. బర్మింగ్‌హామ్ యూనివర్శిటీలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశారు. 2016 నవంబర్‌లో పెద్దనోట్లను రద్దు చేసినప్పుడు ఆర్థిక వ్యవహారాల కార్యదర్శిగా శక్తికాంతదాస్ ఉన్నారు. 2017 జూలై 1 నుంచి పలు ప్రత్యక్ష పన్నులు జీఎస్‌టీలో విలీనం చేయడంలో ఆయన కీలకంగా వ్యవహరించారు. 2021లో ఆర్బీఐ గవర్నర్‌గా ఆయన పదవికాలం ముగియాల్సి ఉండగా మరో మూడేళ్లు పదవీకాలాన్ని పొడిగించారు.

## తెలంగాణ పరువు తీస్తున్న రేవంత్ రెడ్డి

యాక్సిడెంటల్ సిఎం అంటూ విమర్శలు

దమ్ముంటే ఏడాది పాలనపై అసెంబ్లీలో చర్చ చేద్దాం

కెటిఆర్ సవాల్




**హైదరాబాద్,ఫిబ్రవరి22:** కాంగ్రెస్ ఏడాది పాలనపై అసెంబ్లీలో చర్చించేందుకు సిద్దమా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ చేశారు.తెలంగాణ ఆర్థిక స్థితిపై అసెంబ్లీలో చర్చకు పెట్టాలని డిమాండ్ చేశారు. సభ సాక్షిగా నాలుగు కోట్ల ప్రజల ముందు సీఎం రేవంత్ బట్టలు విప్పుతామని హెచ్చరించారు. పాలన చేతకాని సన్యాసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని విరుచుకుపడ్డారు. సీఎం రేవంత్.. అచ్చోసిన ఆంబోతు మాదిరి రంకెలు వేయటం మానుకోవాలన్నారు. సొంత రాష్ట్రాన్ని క్యాన్సర్‌తో పోల్చిన భావదారిద్ర్యపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటూ దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కోటీశ్వరులైన మహిళలను మాత్రమే రేవంత్ ఓట్లు అడగాలన్నారు. తెలంగాణ దివాలా తీసిందని.. గత 15 నెలలుగా కాంగ్రెస్ గోబెల్స్ ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. స్వయంగా ముఖ్యమంత్రి తెలంగాణ పరువును గంగలో కలుపుతున్నారన్నారు. కాళేశ్వరంపై కొంతమంది సన్యాసులు చెత్తవాగుడు బంద్ చేయాలని అన్నారు. తెలంగాణ ఆర్థికస్థితిపై ఫిబ్రవరి 17న డిప్యూటీ సీఎం భట్టి విడుదల చేసిన సమగ్రమైన నివేదికను రేవంత్ చదువుకోవాలని సూచించారు.

## 10వేల కోట్లిచ్చినా జాతీయ విద్యావిధానాన్ని ఒప్పుకోం

తమిళనాడు సీఎం స్టాలిన్



**చెన్నై, ఫిబ్రవరి 22:** జాతీయ విద్యావిధానం అమలుకు అంగీకరిస్తేనే రూ.2వేల కోట్ల నిధులను విడుదల చేస్తామని కేంద్రప్రభుత్వం చెబుతోందని, కానీ, 10వేల కోట్లిచ్చినా ఆ విద్యావిధానాన్ని తమ రాష్ట్రంలో అమలుపరిచే ప్రసక్తేలేదని తమిళనాడు సీఎం స్టాలిన్ ప్రకటించారు. శనివారం కడలూరు జిల్లాలో 'తల్లిదండ్రులను గౌరవిద్దాం' అనే పేరుతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపే కార్యక్రమాన్ని భారీఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టాలిన్ జాతీయ విద్యావిధానంపై తీవ్రస్థాయిలో విమర్శల వర్షం కురిపించారు. రాష్ట్రంలో సమగ్ర శిక్షా అభియాన్ పథకం అమలుకు చెల్లించాల్సిన రూ.2152 కోట్ల నిధులను అకారణంగా నిలిపేశారని, తద్వారా ఆ పథకంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు జీతాలు లేకుండా చేశారని కేంద్రాన్ని దుయ్యబట్టారు. జాతీయ విద్యావిధానం సామాజిక న్యాయానికి వ్యతిరేకమైనదన్నారు.

తాము ఏ భాషకూ వ్యతిరేకం కాదన్నారు. రాష్ట్రంలో హిందీభాషను నేర్చుకోవడానికి ఎలాంటి అడ్డంకులు లేవన్న ఆయన, ఆ భాషను నిర్బంధంగా అమలు చేయాలన్న ఆలోచననే దశాబ్దాల తరబడి వ్యతిరేకిస్తున్నామని చెప్పారు.

## శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్ వద్ద
# భారీ ప్రమాదం

- సొరంగ పనులు చేపడుతుండగా కూలిన పైకప్పు
- ఏడుగురు కార్మికులకు తీవ్ర గాయాలు - ఆస్పత్రికి తరలించి చికిత్స



**నాగర్‌కర్నూలు,ఫిబ్రవరి22:** ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద ప్రమాదం చోటుచేసుకుంది. నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలో శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్ వద్ద ఈ భారీ ప్రమాదం చోటుచేసుకుంది. శనివారం ఉదయం 8:30 గంటల సమయంలో మూడుమీటర్ల మేర పైకప్పు కూలిపోయిన ఘటనలో ఏడుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. టన్నెల్ పనులు జరగుతున్న సమయంలో ఈ ప్రమాదం సంభవించడంతో ప్రాజెక్టు పరిసరాల్లో తీవ్ర కలకలం రేగింది. ఎడమవైపు సొరంగ పనులు జరుగుతుండగా, 14వ కిలోమీటర్ వద్ద ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో మూడు మీటర్ల మేర పైకప్పు పడిపోయింది. ఎడమవైపు సొరంగం 14వ కిలోమీటర్ వద్ద ప్రమాదం చోటు చేసుకుంది. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలనే లక్ష్యంతో ఇటీవల ప్రభుత్వం పనులను తిరిగి ప్రారంభించింది. ఇందులో భాగంగా నాలుగు రోజుల క్రితం పనులు ప్రారంభమయ్యాయి. ఈ ఉదయం ఆ పనుల్లో ప్రమాదం చోటుచేసుకుంది. టన్నెల్ పైభాగంలో మూడు మీటర్ల మేర పడిపోయింది. నాగర్‌కర్నూల్ జిల్లాలోని దోమలపెంట సమీపంలో పనులు జరుగుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. అధికారులు ఘటనాస్థలికి వెళ్లి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ఈ ఘటనలో ముగ్గురు కార్మికులకు తీవ్ర గాయాలైనట్లు సమాచారం. వీరిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. శ్రీశైలం ప్రాజెక్టు వెనుక జలాల నుంచి టన్నెల్ ద్వారా వెనుకబడిన నల్గొండ జిల్లాకు సాగు, తాగు నీరందించేందుకు ఈ ప్రాజెక్టు రూపకల్పన చేశారు. ఇందులో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలో సొరంగ మార్గం నిర్మిస్తున్నారు. ఆ పనుల్లో మొదటి షిఫ్ట్‌లో సుమారు 50 మంది కార్మికులు సొరంగంలోకి వెళ్లారు. ఉదయం 8.30 గంటల సమయంలో కార్మికులు పని చేస్తుండగా.. ఆకస్మాతుగా పైకప్పు కూలి మట్టిపెల్లలు విరిగి పడ్డాయి. దీంతో కార్మికులు భయాందోళనకు గురయ్యారు. వారిలో 42 మంది బయటకి రాగా.. 8 మంది కార్మికులు లోపల చిక్కుకున్నట్లు సమాచారం. ఘటనాస్థలి వద్ద నీటిపారుదల శాఖ అధికారులు, పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు.

## టన్నెల్ ప్రమాద ఘటనపై ప్రధాని ఆరా

సిఎం రేవంత్ రెడ్డికి ఫోన్ చేసి తెలుసుకున్న మోడీ

**హైదరాబాద్,ఫిబ్రవరి22:** ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాద ఘటనపై ప్రధాని మోడీ ఆరా తీశారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫోన్ చేశారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలను రేవంత్‌రెడ్డి.. ప్రధానికి వివరించారు. సొరంగంలో ఎనిమిది మంది చిక్కుకున్నారని, వారిని కాపాడేందుకు సహాయక చర్యలు చేపట్టినట్టు తెలిపారు. మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారని వెల్లడించారు. ఘటనా స్థలికి ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపిస్తున్నట్టు ప్రధాని మోదీ.. సీఎంకు చెప్పారు. పూర్తి స్థాయిలో సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే 3 ఎన్డీఆర్ఎఫ్ బృందాలు టన్నెల్ వద్దకు చేరుకున్నాయి. విజయవాడ నుంచి రెండు, హైదరాబాద్ నుంచి ఒక బృందం ఘటనా స్థలికి చేరుకున్నాయి. సింగరేణి నిపుణుల బృందం కూడా అక్కడికి వెళ్లనుంది. నాగర్‌కర్నూల్ కలెక్టర్, ఎస్పీ ఘటనా స్థలిలోనే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని దోమలపెంట సమీపంలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద శనివారం ఉదయం ప్రమాదం చోటుచేసుకుంది. ఎడమవైపు సొరంగం 14వ కిలోమీటర్ వద్ద మూడు మీటర్ల మేర పైకప్పు పడిపోయింది. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలనే లక్ష్యంతో ఇటీవల ప్రభుత్వం పనులను తిరిగి ప్రారంభించింది. ఇందులో భాగంగా నాలుగు రోజుల క్రితం పనులు ప్రారంభమయ్యాయి. ఈ ఉదయం మొదటి షిఫ్ట్‌లో సుమారు 50 మంది కార్మికులు సొరంగంలోకి వెళ్లారు. ఉదయం 8.30 గంటల సమయంలో కార్మికులు పని చేస్తుండగా.. అకస్మాతుగా పైకప్పు కూలింది. దీంతో కార్మికులు భయాందోళనకు గురయ్యారు.

# పుట్టగొడుగుల్లా పుట్టకొస్తున్న బెల్ట్ షాపులు

**- అధికారుల పర్యవేక్షణ ఏది.? - మామూళ్ల మత్తులో సంబంధిత శాఖ?**






**వెంకటాపురం (తొలి సమయం) ఫిబ్రవరి 22**

గ్రామాల్లో బెల్ట్‌షాపుల దందా జోరుగా సాగుతోంది వెంకటాపురం మండలంలో రాత్రింబవళ్లు మద్యం ఎరులై పారుతుంది . గ్రామాల్లో పుట్టగొడుగుల్లా బెల్ట్ షాపులు వెలుస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారు. అనేక మంది బెల్ట్ షాపుల్లో మద్యం కొనుగోలు చేసి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. అప్పులు చేసి తాగడంతో కాపురాలు వీధి పాలవుతున్నాయి. మండలంలోని అధికారిక వైన్ షాప్ లు రెండు ఉండడంతో నిత్యం వచ్చే మద్యం ప్రియులకు ఎంఆర్పీ ధరకు మించి కోటర్ పై 30 రూ తీసుకోని అమ్మకాలు చేస్తున్నారు. కానీ సిండికేట్ కారణంతో విచ్చలవిడిగా పెరుగుతున్న బెల్ట్ షాపు నిర్వాహకులు క్వార్టర్ పై రూ.50 హాఫ్ పై రూ. 100 ఫుల్ పై రూ. 200.బీర్ పై రూ.40 అదనంగా వసూలు చేస్తున్నారు. వైన్స్ షాపుల్లో ఉండే ప్రతి ఒక బ్రాండ్ మద్యం బెల్ట్ షాపుల్లో ఉండటం గమనార్హం. ప్రతి ఒక్క గ్రామంలో వీధి వీధికి బెల్ట్ షాపులు పెట్టడంలో ఆంతర్యమేంటో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఒక్క మాటలో చెప్పాలంటే సంబంధిత ఎక్సైజ్ అధికారులు, అధికారులు కేవలం గుడుంబా స్థావరాలపై దృష్టి పెట్టడంతో పరోక్షంగా బెల్ట్ షాపుల నిర్వాహకులను పెంచి పోషించినట్లుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**గ్రామాల్లో ఎనీ టైం మద్యం**

పట్టణ ప్రాంతాల్లో రాత్రి సమయంలో మద్యం దొరుకదు. కానీ ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో, గ్రామీణ ప్రాంతాల్లో ఏ మధ్య రాత్రి అయిన బెల్ట్ షాప్ తలుపు తట్టితే చాలు ఏటీఎం లాగా కావలసిన మద్యం ప్రత్యక్షం అవుతుంది. ధర ఎంతైనా పర్వాలేదు అన్నట్లు మద్యం ప్రియుల వ్యవహారం ఉంది. ఏది ఏమైనా గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపుల నిర్వాకంతో ప్రధానంగా యువత పెడ దారిలో పయనిస్తోందని విమర్శలు వినిపిస్తున్నాయి ఎంతో విలువైన తమ భవిష్యత్తును అబాసుపాలు చేసుకుంటున్నారు. గ్రామాల్లో మధ్య రాత్రి మద్యం అమ్మకాలు చేయడం వలన మద్యం ప్రియులు మత్తులో ఏం చేస్తారో కూడా అర్థం కాని పరిస్థితి నెలకొందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు

**పేరుకు కిరాణం.. అమ్మేది మద్యం సీసాలు**

మండలంలోని పలు గ్రామాలలో ఎక్కువ మంది పేరుకు కిరాణా దుకాణాలు నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారు. సొంత ఇళ్లలో పెద్ద ఫ్రిడ్జ్ లో పెట్టుకుని మరీ విక్రయిస్తున్నారు. మద్యం మత్తులో ఇళ్ల మధ్యలో గొడవలు పడుతూ అర్ధరాత్రి వరకు మద్యం ప్రియులు నానా రభస చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రతి గ్రామంలో బెల్ట్ షాపుల కారణంగా మద్యం ఏరులై పారుతోంది.

**పచ్చని సంసారాల్లో మద్యం చిచ్చు..**

విచ్చల విడిగా గ్రామాల్లో దొరుకుతున్న మద్యం పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతోంది. ఊరూరా బెల్టుషాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. దీంతో పొద్దంతా పని చేసి సంపాదించిన సొమ్మును మద్యానికి వెచ్చిస్తూ కుటుంబాలను వీధిన పడేస్తున్నారు. గ్రామాల్లో బెల్ట్‌షాపులు నిర్వహిస్తుండటంతో యువత పెడదారి పడుతోంది. ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారన్న ఆరోపణలు విపిస్తున్నాయి.

# కలెక్టర్‌ని కలిసిన మొక్కజొన్న రైతులు

**రైతులకు న్యాయం చేయాలని కలెక్టర్ ని కోరిన ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి..**

**బాండ్ మొక్కజొన్న రైతులను పేరుతో దగా చేసిన కంపెనీల డీలర్లు..**



వెంకటాపురం (తొలి సమయం) ఫిబ్రవరి 22:

కార్పొరేట్ కంపెనీల డీలర్ల చేత దారుణంగా మోసపోయిన మొక్కజొన్న రైతులను కాడాలని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీ ఎస్ ని కోరినారు. శుక్రవారం నర్సింహా మూర్తి రైతులతో పాటు కలిశారు. సింజెంట, హై టెక్, మోన్ సెంట వంటి మొక్కజొన్న విత్తనాలు వేసి వెంకటాపురం, వాజేడు, మండలాల రైతులు నష్టపోయారని తెలిపారు. బహుళ జాతి విదేశీ విత్తన ఉత్పత్తి కంపెనీలను అడ్డుపెట్టుకొని కొంతమంది దళారుల అవతారం ఎత్తి రైతులను దగా చేస్తున్నారని అన్నారు. విదేశీ విత్తన ఉత్పత్తి కంపెనీ లను అనుమతులు లేకుండా గత కొన్నేళ్లుగా మొక్కజొన్న విత్తనాలు ఇచ్చి కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నారని వివరించారు. సింజెంట మొక్కజొన్న 4000 ఎకరాలు, హై టెక్ మొక్కజొన్న ఐదు వేల ఎకరాలు, మొన్సెంట్ వెయ్యి ఎకరాల్లో రైతుల చేత వ్యవసాయం చేపిస్తున్నట్లు కలెక్టర్ కు తెలిపారు. బాండ్ వ్యవసాయం అని నోటి మాట చెప్పి కంపెనీ తో ఆర్గనైజర్లు ఒప్పందం చేసుకొని రైతులకు రావలసిన ప్రయోజనాలను ఆర్గనైజర్లు తన్నుకు పోతున్నారని అన్నారు. సింజెంట మొక్కజొన్న విత్తనం ఎకరానికి మూడు టన్నులు వస్తుందని, హై టెక్ మొక్కజొన్న నాలుగు టన్నులు వస్తుందని, టన్నుకు ఇరవై ఎనిమిది వేలు ధర ఇస్తామని నమ్మబలికి నట్లు వివరించారు. పంట చేతికి వచ్చే సమయానికి మొక్కజొన్న కండెలు తప్ప గింజ ఎక్కలేదని, దిగుబడి ఎకరానికి ఒక టన్ను మాత్రమే వచ్చినట్లు రైతులు కలెక్టర్ ముందు వాపోయారని తెలిపారు. దిగుబడి తగ్గి నష్టపోయామని కంపెనీ ల ఆర్గనైజర్లను అడిగితె మొఖం చేటే స్తున్నారని అన్నారు. నష్టపరిహారం ఇవ్వం పొమ్మని అంటున్నారని కలెక్టర్ కు తమ సమస్య ను వివరించినట్టు ఆయన తెలిపారు. సింజెంట, హై టెక్, మోన్సెంట మొక్కజొన్న పంటలు వేసి దిగుబడి రాక నష్టపోయిన రైతులకు కంపెనీల నుండి నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని కలెక్టర్ ని కోరినారు. కలెక్టర్ దివాకర టి ఎస్ మాట్లాడుతూ కంపెనీ ఆర్గనైజర్లు, రైతులతో కలిసి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వాస్తవాలు తెలుసు కొని రైతులకు ఖచ్చితంగా న్యాయం చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు.

# గోల్డెన్ కిడ్స్ ఫుడ్ ఫెస్టివల్...

**విద్యార్థులను అభినందించిన : వడప్ప భూపాల్ రావు**



**తొలి సమయం వరంగల్ ఫిబ్రవరి 22:**

రుచికరమైన నోరూరించే 130 రకాల వంటకాలతో కొత్తవాడలోని గోల్డెన్ కిడ్స్ హై స్కూల్ నందు ఫుడ్ ఫెస్టివల్ శనివారం ఘనంగా నిర్వహించారు. స్కూల్ కరస్పాండెంట్ సుజాత ప్రిన్సిపాల్ మాధవి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులతో పాఠశాల ప్రాంగణమంతా చిన్నారులతో పండగ వాతావరణం నెలకొంది విద్యార్థులు తమ తమ ఇండ్లలో తయారుచేసిన తినుబండారాలు స్టాల్స్ లాగా పెట్టి వచ్చిన అతిథులకు తల్లిదండ్రులకు వంటకాలు గురించి చెబుతూ వాటి ప్రాధాన్యతను వివరిస్తున్న ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వడుప్ప స్టేట్ అడ్వైజర్ భూపాల్ రావు ప్రెసిడెంట్ కనకయ్య సెక్రెటరీ విలియం ట్రెజరర్ సుధీర్ అశోక్ నసీరుద్దీన్ తదితరులు పాల్గొని ఫుడ్ ఫెస్టివల్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులతో ఇలాంటి కార్యక్రమాలు చేయించడం ద్వారా ఆహారపు అలవాట్లు ఆరోగ్య సమస్యల పట్ల అవగాహన రావడంతో పాటు ప్లాస్టిక్ ప్యాకెట్లలో రుచికరం కోసం వాడే మసాలాలతో చేసే ఆహారంతో ఆరోగ్యానికి హానికరం కలిగిస్తాయని దానికి భిన్నంగా ఇంట్లో చేసే వంటకాలతో సుమారు 105 స్టాల్స్ విద్యార్థులతో పెట్టించడం ఆనందంగా ఉందని రాబోవు రోజులలో స్కూలు యాజమాన్యం మరిన్ని కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్లాలని అతిధులు అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు సిబ్బంది అజంతా, స్వప్న, రాణి,అస్మా,జ్యోతి, వనిత,యాస్మిన్, శిరీష, రజిత, పావని, శివ,సుగుణాకర్, విద్యాసాగర్, రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు...



## సైకిల్‌పై వెళుతున్న వ్యక్తిని ఢీకొట్టిన పోలీస్ వాహనం

**తొర్రూరు తొలి సమయం ఫిబ్రవరి 22**




తొర్రూరు నుండి ఖమ్మం జాతీయ రహదారిపై రాయపర్తి పోలీసు వాహనం దుబ్బా తండా సమీపంలో చికటాయిపాలెం గ్రామానికి చెందిన బద్ది నాగయ్య అనే వ్యక్తి సైకిల్ పై రోడ్డు క్రాస్ చేస్తుండగా రాయపర్తి పోలీస్ వాహనం అతివేగంగా అతనిని ఢీకొనగా గాయాలపాలు అయ్యాడు పోలీసులు గాయాలు అయినటువంటి బద్ది నాగయ్యను చికిత్స నిమిత్తం తొర్రూరు సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కు తరలించారు పూర్తి వివరాలు తెలియవలసి ఉంది

**జెడ్‌పీహెచ్‌ఎస్ అమ్మపురం పదో తరగతి పరీక్షల**

## 100% రిజల్ట్స్ సాధించాలి

**ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య**



**తొర్రూరు తొలి సమయం ఫిబ్రవరి 22**

తొర్రూరు మండలం అమ్మపురం గ్రామానికి చెందిన జడ్పీహెచ్ఎస్ పాఠశాలను ఎంఈఓ తనిఖీ చేసి పాఠశాల విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని,విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని, పాఠశాలలోని విద్యార్థులను వారి సామర్థ్యాల విద్యార్థులను అడిగి తెలుసుకు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు అదేవిధంగా పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని విద్యార్థులు అధర్యం చెందకుండా వారికి సున్నిత పద్ధతిలో పాఠాలు బోధించాలని ఉపాధ్యాయులకు సూచిం చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు తుమ్మ వెంకటేశ్వర్లు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు**

## పాలకుర్తి చౌరస్తాలో ప్రమాదాల నివారణకు రాజీవ్ చౌరస్తాలో రింబుల్ స్ట్రిప్స్ (సడలించే ప్యాడ్స్)



**తొలి సమయం తొర్రూరు ఫిబ్రవరి 22**

పాలకుర్తి మండల కేంద్రం లోని రాజీవ్ చౌరస్తాలో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నట్లు స్థానికులు, వాహనదారులు, మరియు వ్యాపారస్తులు చెప్పడంతో, ఈ సమస్యపై తీవ్ర స్పందన వ్యక్తం చేసిన పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి ప్రత్యేక దృష్టిని ఈ ప్రాంతంపై సారించారు. ఆర్ అండ్ బి (రోడ్స్ అండ్ బ్రిడ్జెస్) శాఖ అధికారులతో సాంఘిక సహకారంతో మాట్లాడి, రాజీవ్ చౌరస్తాలో రింబుల్ స్ట్రిప్స్ (సడలించే ప్యాడ్స్) ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రింబుల్ స్ట్రిప్స్ చౌరస్తాలో వాహనాలు వేగంగా రాకపోవడానికి, దారి మరచిపోకుండా, ప్రమాదాలను నివారించడంలో అనేక ప్రయోజనాలు కలిగిస్తాయని వారు భావించారు. ఈ నిర్ణయం ద్వారా స్థానిక ప్రజల నుండి మంచి స్పందన లభించింది ప్రత్యేకంగా వాహనదారులు మరియు చౌరస్తాలో ఉన్న షాపు యజమానులు ఈ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ చర్య వల్ల, వారు తమ వ్యాపారాలు, ప్రజల భద్రత పట్ల మరింత అవగాహన పెంచుకుంటారని భావిస్తున్నారు. రహదారి భద్రతను మెరుగుపరిచేందుకు, ప్రజల ప్రాణాలు కాపాడడానికి దోహదపడుతుందని అన్నారు.

## బలన్మరణం చేసుకున్న యువ రైతుకు ఘన నివాళ్లు అర్పించిన తోటి స్నేహితులు

**తొలి సమయం నర్సంపేట ఫిబ్రవరి 22:**



మహబూబాబాద్ జిల్లాలోని గూడూరు మండలం గాజులగట్టు గ్రామం పాటిమీదిగూడెం వాసి సంగెపు రాజేష్ యువ రైతు... పండించిన పంటకు సరైనా గిట్టుబాటు లేక కుటుంబ ఆర్థిక భారంతో మనస్థాపనికి గురై అప్పుల బాధతో ఎవరు లేని సమయంలో తన ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. గమనించిన స్థానికులు హుటాహుటిన మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ప్రాణాపాయ స్థితిలో ఉన్న సంగెపు రాజేష్ మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిన్న సాయంత్రం తుది శ్వాస విడిచారు. పోస్టుమార్ట్ నిమిత్తం ఈ రోజు స్వగ్రామం చేరుకున్న రాజేష్ పార్ధివా దేహానికి పూలమాల వేసి ఘన నివాళ్లు అర్పించారు పాటిమీది గూడెం యూత్ సభ్యులు. ఈ పార్దివ దహన సంస్కరణలో గ్రామస్తులు నాయకులు బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను ఖండించండి

## పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు భూక్య శ్యామ్



**తొలిసమయం, ఇల్లందు. ఫిబ్రవరి 22:**
పిడిఎస్యు తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నేడు ఖమ్మం జిల్లాలోని శ్రీ చైతన్య కళాశాల ఎదుట నిరసన ర్యాలితో కళాశాల ముందు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న పి డి ఎస్ యు నాయకులను అక్రమంగా అరెస్టు చేసి టూ టౌన్ పోలీస్ స్టేషన్కు తరలించడాన్ని ఖండిస్తున్నాం పిడి ఎస్యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నాను అక్రమంగా అరెస్టు చేసిన రాష్ట్ర సహాయ కార్యదర్శి జి మస్తాన్ రాష్ట్ర నాయకులు ఈ రాజేష్ ను అక్రమంగా అరెస్టు చేసి టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న శ్రీ చైతన్య విద్య సంస్థలలో విద్యార్థులు శారీరకంగా మానసికంగా ఒత్తిళ్లకు గురవుతూ ఆత్మ హత్యలకు ప్రేరేపిస్తున్న యాజమాన్యాన్ని అనుమతులను రద్దు చేయాలనీ నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న శ్రీ చైతన్య విద్యా సంస్థలు రాష్ట్రంలో ఎక్కడ ఉన్న తక్షణమే వాటిని సీజ్ చేయాలని కొన్ని జిల్లాలలో ఉన్న శ్రీ చైతన్య భవనాలు పూర్తి కాకముందుగా నే అక్కడ విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న పరిస్థితి, పాఠశాల కళాశాలల ర్యాంకుల కోసం విద్యార్థులను ఒత్తిళ్లకు గురిచేస్తూ గంటలకొద్దీ స్టడీలను ఏర్పాటుచేసి వారిని వేధిస్తున్నటువంటి పరిస్థితి ఉందని వారు అన్నారు, వీటిపై ప్రశ్నిస్తున్న విద్యార్థి నాయకులను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించడం దేనికి సంకేతమని అన్నారు, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దు చేస్తామని చెప్పి నేటికీ 14 నెలలు గడుస్తున్న ఇంకా అనుమతులను రద్దు చేయడం లేదని వారు అన్నారు తక్షణమే అరెస్టు చేసిన పిడిఎస్యు నాయకులను విడుదల చేయాలని వారు అన్నారు.అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల జీవితాలతో ఆటాడుకుంటున్న శ్రీ చైతన్య ఖబర్దార్ శ్రీ చైతన్య నారాయణ విద్యాసంస్థలను వెంటనే రద్దు చేయాలని లేని క్రమంలో రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో కాశి రాజు సంజయ్ సింహాద్రి పాల్గొన్నారు.

# స్వాతంత్రం వచ్చి 75 ఏళ్ళు గడిచినా ఇంకా సమానత్వం కోసం పోరాడుతున్నాం

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని




**తొలిసమయం, ఇల్లందు. ఫిబ్రవరి. 22:**
మణుగూరు మండలం చిక్కుడు గుంట గ్రామంలో ఏర్పాటు చేసిన అమరవీరుల సంస్మరణ సభ లో ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పాల్గొని మాట్లాడుతూ సామాన్యులు లేచిన దగ్గర్నుంచి పడుకునే వరకు వాడే ప్రతి వస్తువుకు %+టూ% పేరుతో పన్నులు కడుతూ లక్షల కోట్ల రూపాయల ఆదాయాన్ని సమకూరుస్తుంటే సంపన్నులకు రాయితీలు ఇస్తూ లక్షల కోట్ల రూపాయల ధనాన్ని పెట్టుబడులుగా పెడుతూ ,పేదవాడికి ఇచ్చే సాయాన్ని మాత్రం ఉచితల పేరుతో ప్రచారం చేయడం తగదు దేశంలో 120 కోట్ల మంది ప్రజలు కష్టపడుతుంటే సంపద అంతా కేవలం పదిమంది సంపన్నుల చేతుల్లో ఉంది ప్రజా వ్యతిరేక విధానాలతో బడ్జెట్లను ప్రవేశపడుతూ, ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటుకరణం చేస్తూ అందులో ఆదాయం వెతుక్కుంటుంది కేంద్ర ప్రభుత్వం అని వారు అన్నారు,కానీ కొన్న ప్రతి వస్తువుకు పన్ను కట్టే పేదవాడికి మాత్రం ఏం ఒరగడం లేదు ఈ పరిస్థితి మారాలి ఓటేసే రోజు వెయ్యి రూపాయల వైపు చూస్తే మీ భవిష్యత్తు అంధకారంలోకి పోయినట్లే అని అన్నారు ఇకపోతే ఈ ప్రాంతంలో మీరు చరిత్ర తీసుకోండి చరిత్రలో పోడు భూములు పోరాటం చేసింది కమ్యూనిస్టు లె అదేవిధంగా ఇల్లు లేని వాళ్ళ కోసం పోరాటం చేసింది కమ్యూనిస్టులే చిక్కుడు గుంట గాని లేకపోతే రామానుజవరం కాని ఈ చుట్టుపక్కల గ్రామాలలో కొన్ని వేలవేల ఇల్లు లక్షలు ఎకరాలు భూమి పేదవాడికి పంపిణీ చేసింది కమ్యూనిస్టు లే ఎప్పుడైనా మీరు ఇతర పార్టీ నాయకులను అడగండి మీరు ఏదైనా ఒక ఊరిలో పేదవాడికి ఉండటానికి భూమి కానీ వ్యవసాయ భూమి కానీ ఒక్క అడుగు భూమిని దానం చేశారా అడగండి, అంటూ అయినా ప్రశ్నించారు, ఈ కార్యక్రమంలో వారితో పాటు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు అయోధ్య, పినపాక నియోజకవర్గం కార్యదర్శి పుల్లారెడ్డి, మణుగూరు పట్టణ కార్యదర్శి,సుధాకర్, తదితరులు పాల్గొన్నారు

# లైంగిక వేధింపులకు గురి చేస్తున్న వ్యక్తులకు వత్తాసు...

**ఫిర్యాదు చేసిన మహిళలపై వేధింపులు సిగ్గుచేటు**

**పారిశుద్ధ్య కార్మికులను వేధింపులకు గురి చేస్తున్న ప్రిన్సిపల్ డాక్టర్ సునందిని సస్పెండ్ చేయాలి**

**పి.సురేష్ తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి**

**వనపర్తి ప్రభుత్వ మెడికల్ కళాశాల ఎదుట పారిశుద్ధ్య కార్మికుల నిరసన**




**తొలిసమయం, ఇల్లందు. ఫిబ్రవరి 22 :**
వనపర్తి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో మహిళా సిబ్బందికి రక్షణ లేకుండా పోతుందని, చర్యలు తీసుకోవాల్సిన కళాశాల ప్రిన్సిపల్ చోద్యం చూస్తూ రక్షణ కల్పించాలని ఫిర్యాదులు చేసిన మహిళ కార్మికులను టార్గెట్ చేసి వేధింపులకు గురి చేయడం సిగ్గుచేటని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి సురేష్ ఆరోపించారు. వనపర్తి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పారిశుద్ధ్య మహిళా కార్మికులపై సెక్యూరిటీ సిబ్బందిపై వరుసగా జరుగుతున్న వేధింపులు ఆగడాలు అక్రమ తొలగింపులు నిరసిస్తూ తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో శనివారం భోజన విరామ సమయంలో కార్మికులు కళాశాల ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ:-ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సునందిని గౌరవప్రదమైన హోదాలో ఉండి ఒక మహిళ అధికారిగా మహిళల మానాలకు రక్షణ కల్పించాల్సిన అధికారై ఉండి మహిళల పట్ల అనుచితంగా అవమానకరంగా లైంగికంగా హింసిస్తున్న వారికి ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించడం హాస్యాస్పదం అన్నారు. మెడికల్ కళాశాలలో కాంట్రాక్టు ఉద్యోగి అయిన రవి, రెగ్యులర్ ఉద్యోగి మరో వ్యక్తి మహిళా కార్మికులపై నీచ బుద్ధితో నిత్యం లైంగిక వేధింపులకు గురి చేస్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పిర్యాదులు ఇచ్చిన నేపథ్యంలో సంఘటనపై విచారణ జరపకుండా ఫిర్యాదులు ఇచ్చిన కార్మికులను టార్గెట్ చేస్తూ వ్యక్తిగతంగా కక్షపూరితకంగా వేధింపులకు గురి చేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. ప్రిన్సిపల్ హోదాల ఉండి అనాధికారికంగా ఐదు మంది కార్మికులను మెడికల్ కళాశాల నుండి మహబూబ్ నగర్ తమ సొంత ఇంటికి తీసుకెళ్లి పనిచేయించుకొని మూడు నెలలు గడిచిన తర్వాత ఆ కార్మికులపై దొంగతనం చేశారని నెపం మోపడం బాధాకరమన్నారు. కాంట్రాక్టు ఉద్యోగి రవి పై గతంలో కూడా అనేక లైంగిక ఆరోపణలు వచ్చాయని ఒక ఔట్సోర్సింగ్ మహిళా ఉద్యోగి రవి వేధింపులపై ప్రిన్సిపల్ కి ఫిర్యాదు చేస్తే ఆ మహిళా ఉద్యోగిని తొలగించిన సంఘటన ఉన్నదని అన్నారు. ఇప్పటికీ ఆమె 13 నెలలుగా ఉద్యోగం కోల్పోయి న్యాయం కోసం తిరుగుతున్నదని అన్నారు.వీరు భర్తలు లేని ఒంటరి మహిళల కార్మికులను ఎంపిక చేసుకొని చిత్రవధకు గురి చేస్తున్నారని, అనుకూలంగా మారకపోతే తప్పుడు నిందల మోపడం పరిపాటిక మారిందని అన్నారు. కార్మికులు ఎప్పుడైతే ఫిర్యాదులు చేశారో అప్పటినుండి కార్మికుల వెనుకనే కొద్దిమందిని కేటాయించి ఫోటోగ్రాఫర్ల మాదిరిగా ఫోటోలు తీస్తూ కార్మికులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారని అన్నారు. కార్మికులు తిండి కూడా సరిగ్గా తినకుండా పనిచేస్తున్నారని అన్నారు. అలసిపోయి కూర్చున్న ఫోటోలు తీసి ఉద్యోగాల నుండి తొలగిస్తామని తీవ్రమైన మనోవేదనకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. సుజాత అనే పారిశుద్ధ్య మహిళా కార్మికురాలు క్లాస్ రూమ్ శుభ్రం చేస్తు జేబులో చెయ్యి పెట్టుకుంటే దొంగతనం చేసిందని అబండాలు మోపి కార్మికురాలని అక్రమంగా తొలగించారని తను ఏ తప్పు చేయలేదని వేడుకుంటూ నిన్న మండుటెండలో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు గేటు బయటనే ఉండి ఎండ తాపానికి స్పృహ కోల్పోతే తోటి కార్మికులు గుర్తించి అంబులెన్స్ సహాయంతో ఆసుపత్రికి తరలించారని అన్నారు. కనుక ఉన్నతాధికారులు ఈ సంఘటనలపై సమగ్ర విచారణ జరిపి కార్మికులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. లేనిచో దశలవారీగా ఉద్యమాలకు సిద్ధమవుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి కార్మికులు మద్దిలేటి,వరుణ్, షెకిల్, రాజశేఖర్,మన్నెమ్మ చెన్నమ్మ పిరమ్మ సైదాబేగం లావణ్య నారమ్మ రమ్య దేవమ్మ శివలిల బొజ్జమ్మ రాజేశ్వరి ఇంద్రజా తదితరులు పాల్గొన్నారు.

# నేడు గురుకుల ఎంట్రన్స్ టెస్ట్

**లక్షన్నరకు పైగా అప్లికేషన్లు...**

**ప్రశాంతంగా పరీక్ష నిర్వహించాలి...**

**విధ్యార్థులకు ఆల్ ది బెస్ట్ - మంత్రి పొన్నం ప్రభాకర్**

**తొలి సమయం హైదరాబాద్ డిస్క్ ఫిబ్రవరి 22**



రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకులాల్లో ఐదు నుంచి 9వ తరగతిలో ప్రవేశాల కోసం రేపు ప్రవేశ పరీక్ష రాసే విద్యార్థులకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆల్ ది బెస్ట్ చెప్పారు. గురుకుల కామన్ ఎంట్రన్స్ టెస్ట్ కోసం మొత్తం 1,67,708 అప్లికేషన్లు వచ్చాయి.643 ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకులాల్లో 51,968 సీట్లు ఉండగా, ఇందులో కేవలం ఐదో తరగతిలో అడ్మిషన్ల కోసమే 88,824 అప్లికేషన్లు, 6వ తరగతి ఎంట్రన్స్ కోసం 32,672 అప్లికేషన్లు వచ్చాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.అప్లికేషన్ పెట్టుకున్న విద్యార్థు లంతా తప్పనిసరిగా ఎంట్రన్స్ టెస్ట్ రాయాలని గురుకులాలకు ప్రభుత్వం పెద్ద పీఠ వేస్తుందని నాణ్యమైన విద్య తో పాటు మెస్ ఛార్జీలు పెంచిందని పేర్కొన్నారు.రేపు జరిగే గురుకుల కామన్ ఎంట్రన్స్ టెస్ట్ విద్యార్థులంతా ప్రశాంతత వాతావరణం లో రాయాలని అందరికీ ఆల్ ది బెస్ట్ చెప్తూ మంత్రి పొన్నం ప్రభాకర్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## రైతులను యూరియా కోసం గోసపెడుతున్న

# అధికారులా...ప్రభుత్వమా..

**రైతులకు ఇబ్బందులు తప్పవా..**



**తొలి సమయం తొర్రూరు ఫిబ్రవరి 22**
తొర్రూరు మండల కేంద్రంలో కోపరేటివ్ సొసైటీచే అందించబడుతున్న యూరియా కోసం ఉదయం 8 గంటల నుంచి పడి గావు కాస్తున్న రైతన్నలు యూరియా దొరకక లైన్లో నిలబడి 11 గంటల అయ్యేసరికి యూరియా లోడ్ అయిపోతుంది మళ్లీ వచ్చినాకనే టోకెన్లు ఇస్తామని చెప్పి రైతులతో అనగా రైతులు తిరిగి వెళుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు సరైన సమయానికి యూరియా అందకపోతే పంట పొలాలు ఏ విధంగా మేము పంటలకు సరైన సమయంలో వే యలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు ఇది అధికారుల తప్పిదమా లేదా ప్రభుత్వం అందించడం లేదా ఒక క్రాప్ కు ఎంత యూరియా అవసరమో ఇంతవరకు ప్రభుత్వం గుర్తించలేకపోవడం ఇది ప్రభుత్వ వైఫల్యం కిందికి వస్తదా అధికారుల వైఫల్యం తెలియదు కానీ రైతులు ఉదయం నుంచి నిలబడి మధ్యాహ్నం వచ్చేసరికి దొరకకపోయేసరికి అటు కూలికి పోతే ?1000 వస్తాయి ఇటు యూరియా దొరకపోవడం వల్ల ఒక రోజు వేస్ట్ అయితది ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని సరైన సమయానికి యూరియా దిగుమతి అయ్యే విధంగా చూడాలని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

## ప్రాథమిక వ్యవసాయ కో-ఆపరేటివ్ సహకార సంఘం తెరిచి వెళ్లిపోయారు

**తొలి సమయం తొర్రూరు ఫిబ్రవరి 22**



తొర్రూరు మండల కేంద్రంలోని కోపరేటివ్ సొసైటీ సహకార సంఘం ఆఫీసు లో ఈరోజు శనివారం 11 గంటల సమ యంలో ఆఫీసులో ఎవరూ లేకపోవడం ఆశ్చర్య పరిచింది అక్కడికి వచ్చిన రైతులు ఒకరి ముఖం ఒకరు చూసుకొని వెళ్ళిపో తున్నారు సొసైటీ బ్యాంకు తీసే ఉంది అందులో ఎవరు లేకుండా ఉంది సహకార సంఘం సంబంధించిన ఆఫీసులో కనీసం ఏ ఒక్కరు లేకపోవడం. వచ్చిన రైతులు వెనుతిరిగి వెళ్లిపోవడం జరుగుతోంది.

## రాణి రుద్రమ,రాణా ప్రతాప్ రెడ్డిలను పరామర్శించిన బిజెపి జాతీయ నేత ఎంపీ డీకే అరుణ

**తొలి సమయం నర్సంపేట ఫిబ్రవరి 22:**



తెలంగాణ రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి గోగుల రాణి రుద్రమదేవి, వరంగల్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాపరెడ్డి తల్లి అనారోగ్యంతో బాధపడుతూ స్వర్గస్తులైనారు. ఆ విషయాన్ని తెలుసుకున్న బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ నర్సంపేటకు చేరుకొని గొగుల జయశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు... ఆమెతో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని బిజెపి నేతలు పాల్గొని ఘనంగా నివాళు లర్పించారు... ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ మృత్యువాత పడడానికి కారణాలు ఇలా అని రాణి రుద్రమ రెడ్డి, రాణా ప్రతాప్ రెడ్డి లను తెలుసుకొని వారిని ఓదార్చారు.ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోతం రెడ్డి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, రాష్ట్ర నాయకులు డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి, కుసుమ సతీష్, పుల్లారావు హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ స్కూల్‌గా ఎంపీపీఎస్ ఉయ్యాల బడవ




**తొలిసమయం, కొత్తగూడెం ఫిబ్రవరి 22 :**
లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ కాంప్లెక్స్ లెవెల్‌లో బాలమేళ కార్యక్రమంలో భాగంగా కాంప్లెక్స్ హెచ్ఎం ప్రతి పాఠశాలకు వెళ్లి ఆ పాఠశాల రికార్డ్స్ మరియు పాఠశాల పరిసరాలు అక్కడ పిల్లల సామర్థ్యాలను పరీక్షించగా 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు ఎంపీపీఎస్ ఉయ్యాల బాడవ పాఠశాల నుండి విద్యార్థులు రాష్ట్రాలు వాటి రాజధానులు వారు మాట్లాడే భాషతోపాటు తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల పేర్లు, జిల్లాలోని అన్ని మండలాల పేర్లు, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పేర్లు ఇలా దేశం నుండి మండలం వరకు వివిధ హెూదాలో పనిచేస్తున్న వారి పేర్లతో పాటుగా, అత్యవసర సర్వీసులైన అన్ని టోల్ ఫ్రీ నెంబర్లు వాటి యొక్క ప్రాధాన్యతను అదేవిధంగా ప్రతి ఒక్కరూ వేమన పద్యాలు, తాత్పర్యం జిల్లాలో కలెక్టర్ ప్రవేశపెట్టిన 100 డేస్ ప్రోగ్రామ్స్ తదితర విషయాలపై రాత అంశాలను పరిశీలించి కాంప్లెక్స్ లోనే బెస్ట్ స్కూల్ గా ఉయ్యాల బడవ ప్రశంసా పత్రంతో పాటు మెమెంటో శాలువాతో ఇచ్చి ఇరువురు ఉపాధ్యాయులును పాయం ఆనందరావు (ఏటీఎఫ్ జిల్లా అధ్యక్షులు) బానోత్ రాములు నాయక్ (టీఎస్ టిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి) లను జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఏ. నాగ రాజశేఖర్, మండల విద్యాశాఖ అధికారి మరియు కాంప్లెక్స్ హెచ్ఎం పి.కృష్ణయ్య గారు, మైలారం కాంప్లెస్ హెచ్ఎం రాజమౌళి గారు, లక్ష్మీదేవి పల్లి హై స్కూల్ హెచ్ఎం కొండలరావు, కాంప్లెక్స్ పరిధిలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు పిల్లలు కలిసి వారికి బెస్ట్ స్కూల్ అవార్డు ప్రధానం చేశారు. అనంతరం ఎఫ్ఎల్ఎన్ టిఎల్ఎం బాలమేళాలో ఈవిధ అంశాలలో పిల్లల సామర్థ్యాలను పరీక్షించి గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది.

## "నూతన దంపతులను ఆశీర్వదించిన పేరెంట్స్ కమిటీ"

తొలి సమయం వరంగల్ ఫిబ్రవరి 22:
వరంగల్ జిల్లా పర్వతగిరి సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో హెల్త్ మేడంగా విధులు నిర్వహిస్తున్న స్పందన-యశ్వంత్ ల వివాహ మహెూత్సవం శుక్రవారం సంగం మండలంలోని కుంటపల్లిలోని ఎమ్మార్ గార్డెన్లో జరిగింది. ఈ సందర్భంగా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పేరెంట్స్ కమిటీ ఆ దంపతులను ఆశీర్వదించారు. ఆ దంపతులకు వారి ఫొటో జ్ఞాపకాలతో మంచి ప్రజెంటేషన్ అందజేశారు. ఈ వేడుకల్లో వైస్ చైర్మన్ వేల్పుల కుమారస్వామి, కమిటీ సభ్యులు పొన్నగంటి స్వామి రావు, మేకరి మల్లికార్జున్, మాదాసి కృష్ణ, ముజ్జిక అనిల్ రావు, సప్న, లావణ్య, సుమలత, సుమన్, కుమార్ చందర్ తదితరులు పాల్గొన్నారు...



## గొల్లపల్లిలో దారుణం..!

**డబ్బా పాలు త్రాగి**
**ఇద్దరు కవల పిల్లల మృతి...**
**దర్యాప్తు చేస్తున్న పోలీసులు...**



**తొలి సమయం జయశంకర్ భూపాల పల్లి ఫిబ్రవరి 22:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని గొల్లపల్లి గ్రామంలో దారుణం చోటుచేసు కుంది. వివరాల్లోకి వెళ్తే గొల్లపల్లి గ్రామానికి చెందిన మర్రి కౌసల్య శ్రీ అశోక్ దంపతులకు రెండవ సంతానంలో కవల పిల్లలు ఒక బాబు ఒక పాప జన్మించడం జరిగింది. ఆ పిల్లలకు తల్లిపాలు బదులు మందుల షాపులో దొరికే డబ్బా పాలు తీసుకువచ్చి ఆ పాలను పిల్లలకు త్రాగించడంతో వికటించి ఆ చిన్నారులు నాలుగు నెలల కలిగిన కవల పసిపాపలు శనివారం మృతి చెందడం జరిగింది. ఈ ఘటనపై స్థానిక పోలీసులను బాధితులు ఆశ్రయించడంతో పోలీసులు రంగంలోకి దిగి పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంటుంది.

## మహిళలకు నెలనెలా...2500 పథకం

**చర్చించేందకు అవకాశం ఇవ్వండి**
**సిఎం రేఖాగుప్తాకు మాజీ సిఎం అతిషి లేఖ**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి22:** ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాకు మాజీ ముఖ్యమంత్రి, ఆప్ నేత అతిషి లేఖ రాశారు. మహిళలకు నెలకు రూ.2500 ఇచ్చే పథకం గురించి చర్చించేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఫిబ్రవరి 23న ఆప్ శాసనసభా పక్షాన్ని కలవడానికి సమయం ఇవ్వాలని లేఖలో రేఖా గుప్తాను కోరారు. ఈనెల 20నే ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా ప్రమాణస్వీకారం చేశారు. సాయంత్రం కేబినెట్ సమావేశం ఏర్పాటు చేసి ఆయుష్మాన్ భారత్ పథకంపై నిర్ణయం తీసుకున్నారు. ఇక రేఖా గుప్తా ప్రమాణస్వీకారం రోజునే అతిషి ప్రెస్‌మీట్ పెట్టి.. తొలి కేబినెట్‌లోనే మహిళలకు రూ.2,500 పథకంపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు కదా? అని నిలదీశారు. ఈ పథకం ఎప్పుడు అమలు చేస్తున్నారో చెప్పాలని నిలదీశారు. దీనిపై శుక్రవారం రేఖా గుప్తా స్పందిస్తూ.. ఒక్క రోజు కాకముందే అతిషి విమర్శలు చేస్తున్నారంటూ తప్పుపట్టారు. కాంగ్రెస్, ఆప్ పాలించిన రోజులు గుర్తుచేశారు. మీరేం చేశారంటూ రేఖా గుప్తా తిరిగి ప్రశ్నించారు. తాజాగా మరోసారి అతిషి.. మహిళలకు రూ.2,500 పథకం గురించి లేఖ రాశారు.

# పార్టీ మారిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు రా..

**రేవంత్ సర్కారు పనితీరుపై ఎంపీ డీకే అరుణ సెటైర్లు**
**నారాయణపేటలో సీఎం నిన్నటి వ్యాక్యాలకు హనుమకొండలో డీకే అరుణ స్ట్రాంగ్ కౌంటర్**



**తొలి సమయం హన్మకొండ ప్రతినిధి ఫిబ్రవరి 22:**
వరంగల్, ఖమ్మం , నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా హనుమకొండలోని బిజెపి కార్యాలయంలో శనివారం పత్రిక సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా బిజెపి జాతీయ నేత మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణలో రేవంత్ సర్కార్ పనితీరుపై ఎంపీ డీకే అరుణ సెటైర్లు వేశారు. నారాయణపేట లో నిన్న సీఎం వాక్యాలను పూర్తి స్థాయిలో ఖండించారు. అట్లాగే ఒక స్ట్రాంగ్ కౌంటర్ కూడా ఇచ్చారు రేవంత్ పాలనకు మోడీ పాలనకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది మీపై మీ పాలనపై నమ్మకం ఉంటే నేను చేసిన చాలెంజ్ను స్వీకరించు సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. మీరు కాదు పార్టీ మారిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి దమ్ముంటే ఎన్నికలకు రా అని సవాల్ విసిరారు... ప్రజల్లో మీ మీద మీ పాలన మీద ఎంత నమ్మకం ఎంత విశ్వాసం ఉందో తెలుస్తుందని మోడీ గురించి మాట్లాడే హక్కు మీకు లేదన్నారు. 2047 కల్లా భారతను ఆర్థికంగా తొలి స్థానంలో నిలిచేందుకు భారత ప్రధాని మోడీ కృషి చేస్తున్నాడని అన్నారు. మోడీ పాలన పై విశ్వాసంతోనే మూడోసారి ప్రజలు ఆయనకు ప్రధానిగా గెలిపించారన్నారు చూసి నేర్చుకో రేవంత్ రెడ్డి అలాంటి మహెూనీయుడు మోడీ పాలన చూసి నేర్చుకోవాలి ఒకప్పుడు వీసా ఇవ్వము అన్న అమెరికా లాంటి దేశ అధ్యక్షుడే ఎంత మర్యాదలు ఇస్తున్నారో తెలియదా...? తెలంగాణ రాష్ట్రంలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మూడు స్థానాల్లో బిజెపి అభ్యర్థులు గెలుస్తారన్న నమ్మకం ఉందని ముఖ్యంగా వరంగల్ ,ఖమ్మం, నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి సరోతం రెడ్డి గెలుపు ఖాయమని అన్నారు.. కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందని అందుకే కనీసం అభ్యర్థులను కూడా ఎన్నికల బరిలో పెట్టలేదు. ఇక్కడి కాదు దేశవ్యాప్తంగా ఇక్కడ కాంగ్రెస్ పాలన ప్రజలకు అనుకూలంగా లేరు. హర్యానా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మొన్నటి ఢిల్లీలోని వంగ పాటు తప్పలేదు. ఈ దేశంలో కానీ రాష్ట్రములోనూ ఆల్టర్నేట్ బిజెపి నే.. ముఖ్యంగా తెలంగాణలో ఉపాధ్యాయులు విద్యరంగా సమస్యలు పరిష్కారం కావాలంటే బిజెపి అభ్యర్థి సరోత్తం రెడ్డిని గెలిపించాలని టీచర్లు మేధావులు మీ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని ఆమె కోరారు.

# నేడే బాలకుమారుని జాతరకు రానున్న మంత్రి సీతక్క, మాజీ ఎంపీ సోయం బాపురావు

**తొలి సమయం, మహబూబాబాద్ ఫిబ్రవరి22:**
ఆదివాసి సామాజిక వర్గం చుంచు వారి ఇలవేల్పు బాలకుమారుని జాతర మడగూడెం లో 22,23,24 తేదీలలో ఘనంగా జరుగనున్నది. బాలకుమారుడి జాతర కమిటీ ఆదివాసీ ప్రజా ప్రతినిధులు మరియు ముఖ్య నేతలకు ఆహ్వానం పలికారు. ఫిబ్రవరి 23 న ఆదివారం రోజు బాలకుమారుడు గద్దెల మీద ఆశీనులు కానున్న సందర్భంగా సమ్మక్క తల్లి వారసురాలు, ఆదివాసీ ఆడబిడ్డ పంచాయితి రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి, శ్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క మరియు ఆదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాపురావు ముఖ్య అతిథులుగా రానున్నారని బాలకుమారుడి జాతర కమిటీ మరియు ఆదివాసీ 9తెగల సమన్వయకర్త కోయ పుణ్యం ధర్మ ప్రచారక్ చుంచు రామకృష్ణ ఓ ప్రకటన





ద్వారా తెలిపారు. తలపతి చుంచు శ్రీనివాస్, సారయ్య,సారంగధర్, సుధాకర్ చుంచు లక్ష్మి నారాయణ, పడిగవడ్డెలు,యాప వంశస్తులు చుంచు పాపయ్య, లక్ష్మయ్య,కృష్ణ నగర్ సర్పంచ్ వెంకటలక్ష్మి,,దేవర బాలలు వంశ స్తులు జాతర విజయవంతం చేయడం కోసం అలుపెరుగకుండా పని చేస్తున్నారు. 21 వతారీకు శనివారం తెల్లవారు జాము నుండి జాతర ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి.. ఆదివాసీలు అశేషంగా హాజరై బాలకుమారుని జాతరను జయ ప్రధం చేయాలని చుంచు వారి పరివారం కోరుతున్నారు.

# అత్యంత భక్తి శ్రద్దలతో వనం నుండి "బాలకుమారుడిని తెచ్చిన చుంచ వంశస్తులు"

**ఒల్లు గగుర్పొడిచే ఆదివాసి డోలివాయిద్యాలు, సంప్రదాయ నృత్యాలతో మడగూడెం సర్వత్రా కోయత్తుర్ ధార్మిక వాతావరణం**





**తొలి సమయం డెస్క్ హైదరాబాద్ ఫిబ్రవరి 22:**
చుంచ వంశస్తులచే వారి ఇలవేల్పు బాలకుమారున్ని వనం నుంచి గద్దెల పైకి తీసుకొని వొచ్చారు. ఆదివాసీ సంప్రదాయ వాయిద్యాలు డోలి శబ్దాలు, సంప్రదాయ నృత్యాలు, ఎదురు వనానికి చేసిన ప్రత్యేక పూజలు ఆసక్తిని రేపాయి.వనాన్ని తీసుకొని వస్తున్న తీరు వడ్డెలు, పూజారులు తలపతులు అత్యంత భక్తిశ్రద్దలతో దారి పొడవునా ఆదివాసి నృత్యాలు దారి పొడవున కోయత్తూరు ధార్మిక వాతావరణం సంతరించుకున్నది. మొదట మడగూడెం గ్రామం లోని బాలకుమారుడు కొలువు దీరిన ప్రదేశానికి చేర్చారు. ఆ ప్రదేశంలో 5చెట్లు రావి, జువ్వి, ఊడుగు, నమిలి, ఇప్ప చెట్లు మధ్యలో బాలకుమారడు కొలువు తీరి ఉండడం, ఆదివాసి చారిత్రక ప్రతీతి. వనం నుంచి తెచ్చిన బాలకుమారుడికి ఇక్కడే గోబ్బెలు, గంటలు, పడగ గుడ్డలు అలంకరించి డోలు వాయిద్యాలతో జాతర నిర్వహించే గద్దెల వద్దకు తీసుకునివచ్చే క్రమంలో 7 నిప్పుల గుండాల నుండి దాటారు. ఈ కార్యక్రమం లో కోయం పుణ్యం ధర్మ ప్రచారక్, ఆదివాసీ 9తెగల సమన్వయకర్త చుంచు రామకృష్ణ సారథ్యం వహించగా,చుంచు వంశస్తులు ఆబాలగోపాలం పాల్గొన్నారు. తలపతి చుంచు శ్రీనివాస్, సీమకుమారులు చుంచ రాజశేఖర్, పెద్దవడ్డె పెండేకట్ల సాయికుమార్, పడిగె వడ్డెలు యాప వెంకటయ్య, యాప శ్రీరాములు యాప కృష్ణ యాప భూమయ్య జలుగుడు పడిగె యాప సూర్య ప్రకాష్, చుంచు సారయ్య, చుంచ సారంగాధర్,చుంచు లక్ష్మీనారాయణ,చుంచ సుధాకర్,దేవరబాలలు, శివసత్తులు కృష్ణ నగర్ మాజీ సర్పంచ్ వెంకటలక్ష్మి,యాప వంశస్థులు పాపయ్య, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.. బాల కుమారుడి పాన్పును మొత్తం 5సార్లు మూల గుడినుండి జాతర గద్దెల వద్దకు తీసుకునిరావడం ఆనవాయితి. రాత్రి రెండున్నర గంటల సమయం లోగా రెండు సార్లు పానుపును గద్దెల పైకి తెచ్చారు.







TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101